

# ఏయూ లుక్స్

తెలుగు మాస పత్రిక

ఆంధ్ర విశ్వవిద్యాలయం, విశాఖపట్నం, ఆంధ్రప్రదేశ్

ANDHRA UNIVERSITY
Accredited by NAAC With 'A' Grade
ISO 9001:2015 Certified

aulooks@andhrauniversity.edu.in
aulooks.vizag@gmail.com

ఫోన్ : 0891 - 2844000

August 2020

Chief Patron : Prof. P.V.G.D. Prasad Reddy | Chief Editor Prof. K.Samatha | Publisher : Prof. V.Krishna Mohan | సంపుటి : 2 | సంచిక : 14 | పేజీలు : 4



## చట్టాలపై ప్రజల్లో అవగాహన పెరగాలి

### ఉపరాష్ట్రపతి ఎం.వెంకయ్య నాయుడు



**ఏయూ న్యూస్, ఆగష్టు ;** చట్టాలపై ప్రజల్లో అవగాహన పెరగాలని ఉపరాష్ట్రపతి ఎం.వెంకయ్య నాయుడు అన్నారు. మంగళవారం ఉదయం ఏయూ న్యాయకళాశాల ప్లాటినం జూబ్లీ సమావేశంలో ఆయన ఆన్‌లైన్‌లో ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చట్టాలు సరళంగా ఉండాలని సూచించారు. రాజ్యాంగ పరిరక్షకులు యువతేనన్నారు. ఆదర్శవంతమైన సమాజాన్ని నిర్మించే దిశగా యువత పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు. లింగ అసమానతలు రూపుమాపుతూ మహిళలకు అవకాశాలు మరింత విస్తృతం కావాలని ఆకాంక్ష వ్యక్తం చేశారు. న్యాయవిద్యార్థులు అర్థవంతమైన వాదనను అలవరచుకోవాలని సూచించారు. ఆంధ్రవిశ్వవిద్యాలయం న్యాయ కళాశాల పూర్వవిద్యార్థులు న్యాయ, శాసన, రాజకీయ, పరిపాలన, అధ్యాపక వంటి విభిన్న రంగాలలో ఉన్నతంగా స్థిరపడం జరిగిందన్నారు. కళాశాల రోజులు ఎంతో మధురమైనవన్నారు. జై ఆంధ్ర ఉద్యమం, ఎమర్జెన్సీ సమయాలలో తన అనుభవాలను వివరించారు. విశ్వవిద్యాలయంలో విద్యార్థి దశ తన అభివృద్ధికి పునాదిగా నిలచిందన్నారు. తన రాజకీయ, వ్యక్తిగత ప్రగతికి ఆంధ్రవిశ్వవిద్యాలయమే కారణమన్నారు.తనకు విద్యాబుద్ధులు నేర్పిన ఆచార్యులను పేరుపేరునా గుర్తుచేసుకుని, వారికి కృతజ్ఞతలు తెలియజేశారు. బోధన, పరిశోధన రంగాలలో అత్యుత్తమ ప్రమాణాలను నిలుపుకుంటూ విశ్వవిద్యాలయం ముందుకు సాగాలని ఆకాంక్ష వ్యక్తం చేశారు. గతాన్ని బేరీజు వేసుకుంటూ భవిష్యత్తుకు అవసరమైన బంగారు బాటను సిద్ధం చేసుకోవాలన్నారు. ఆత్మావలోకనం చేసుకుంటూ ముందకు సాగాల్సిన తరుణమిదన్నారు. సామాజిక స్వాతంత్ర్యం కోరుకున్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పేరుతో న్యాయ కళాశాల నిర్వహించడం మంచి పరిణామమన్నారు. ఆయన స్వేచ్ఛ, సమానత్వం కోసం తపిస్తూ ఆదిశగ పనిచేసారని గుర్తుచేసుకున్నారు.

ఇటీవల కాలంలో న్యాయ విద్యను అందించే కళాశాలలు పెరుగుతున్నాయన్నారు. అదే సమయ ంలో వీటిలో బోధకులు, వసతులపై ప్రత్యేక దృష్టి కనబరచాల్సిన అవసరం ఉందన్నారు. తద్వారా నాణ్యతను నిలుపుకుంటూ విద్యను అందించడం ఎంతో అవసరమన్నారు. నిపుణులు దీనిపై దృష్టిసారించాల్సిన అవసరం ఉందన్నారు. చట్టాల రూపకల్పన, మార్పులపై న్యాయ విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలన్నరు. ప్రతీ పౌరునికి న్యాయ సహాయం అందాలన్నారు. న్యాయం పొందడంలో కొంత జాప్యం జరుగుతోందని, దీనిని నియంత్రించాల్సిన అవసరం ఉందన్నారు. నైతికత, విలువలు నిపుకుంటూ యువత సాగాలన్నారు. నిత్యం నూతన జ్ఞానాన్ని పొందడానికి యువత కృషిచేయాలని సూచించారు. విధానాల రూపకర్తలకు అవసరమైన సహకారాన్ని అందించాలని కోరారు. వర్సిటీ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి మాట్లాడుతూ ఏయూ విద్యను అందించే విద్యాలయంగా , భవిష్యత్ సమాజాన్ని నిర్మించే కేంద్రంగా నిలుస్తోందన్నారు. ఏయూ న్యాయ కళాశాల 75 సంవత్సరాల ఘన చరిత్రను సొంతం చేసుకుందన్నారు. ఉన్నత విద్యా ప్రమాణాలను నిలుపుకుంటూ ముందకు సాగుతోందన్నారు.నేటి తరానికి పూర్వవిద్యార్థులు విలువైన సంపదగా నిలుస్తున్నారని, వారి నుంచి స్ఫూర్తిని పొందుతున్నారన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన నూతన విద్యా విధానాన్ని స్వాగిస్తున్నామన్నారు. ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం దీనికి అమలు చేసే చర్యలు ప్రారంభించిందన్నారు. రాష్ట్రంలో ఉన్నత విద్యలో గ్రాస్ ఎన్‌రోల్‌మెంట్ రేషియో(జిఇఆర్) ప్రస్తుతం 31 శాతం ఉందని, దీనిని 2029 నాటికి 50 శాతానికి పెంచే దిశగా రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్ జగన్ మోహన రెడ్డి కృషిచేస్తున్నారన్నారు. దీనికి ఉపయుక్తంగా జగనన్న విద్య దీవెన, ఫీజు రియంబర్స్‌మెంట్, జగనన్న వసతి దీవెన పథకాలను ప్రవేశ పెట్టి



అమలు చేస్తున్నారన్నారు.

ఆంధ్రవిశ్వవిద్యాలయం న్యాయ కళాశాల ప్రగతిని, అభివృద్ధిని ప్రిన్సిపాల్ ఆచార్య ఎస్.సుమిత్ర వివరించారు. కార్యక్రమంలో జస్టిస్ టి.రజని, జస్టిస్ బట్టు దేవానంద్, న్యాయ కళాశాల పూర్వ ప్రిన్సిపాల్ గుప్తేశ్వర్, బిఓస్ చైర్మన్ ఆచార్య మధుసూదన్, పూర్వ ప్రిన్సిపాల్ ఆచార్య డి.సూర్య ప్రకాశ రావు, డాక్టర్ పి.ఎస్ రావు, డాక్టర్ ఎస్.రామారావు తదితరులు ప్రసంగించారు.




## ఉన్నత విద్యావంతులు సంఖ్య పెంచుతాం

### స్వాతంత్ర్యయ వేడుకల్లో వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి



**ఏయూ న్యూస్, ఆగష్టు ;** ఉన్నత విద్యను అభ్యశించే వారి శాతం 31.25 నుంచి 50 శాతానికి పెంచే దిశగా రాష్ట్ర ప్రభుత్వ నిర్ధేశిత లక్ష్యాన్ని చేరుకోవడానికి కృషిచేస్తామని ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి అన్నారు. శనివారం ఉదయం ఏయూలో స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని జాతీయ పతాకాన్ని ఎగురవేసారు. అనంతరం మాట్లాడుతూ 2029 నాటికి 50 శాతం జిఇఆర్ చేరుకోవడం తమ లక్ష్యమన్నారు. ముఖ్యమంత్రి వై.ఎస్ జగన్ మోహన రెడ్డి దీనిని సాధించే దిశగా అవసరమైన జగనన్న విద్యా దివేన, జగనన్న వసతి దీవెన పథకాలను నిర్వహించడం ముదావహమన్నారు. విద్యార్థిని ఆవిష్కర్తగా, పారిశ్రామిక వేత్తగా తీర్చిదిద్దడానికి రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న ఏపి ఎంటర్‌ప్యూనర్ బోర్డ్, అటల్ ఇంక్యుబేషన్ సెంటర్‌లు ఉపకరిస్తాయన్నారు. మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం చెప్పినట్టుగా అధ్యాపక వృత్తి ఎంతో ఉత్కృష్టమైనదన్నారు. వ్యక్తి సామర్థ్యాలను, నైతిక విలువలను, గుణాలను తీర్చిదిద్ధి భవిష్యత్ పౌరులను అందించే శక్తి విద్యకు ఉందన్నారు. మేధో సంపదను, నైతికతను పెంపొందించే కేంద్రాలుగా విశ్వవిద్యాలయాలు నిలుస్తాయని, ఇవి నిరంతరం తమ ప్రమాణాలు మెరుగుపరచుకుంటూ ముందుకు సాగాల్సిన అవసరం ఉందన్నారు. దేశభక్తే దేశాన్ని సమైక్యంగా ఉంచుతోందన్నారు. దేశ స్వాతంత్ర్యం కోసం త్యాగాలు చేసిన వారిని గుర్తుచేసుకోవడం, వారి త్యాగాల ఫలితంగా లభించిన స్వాతంత్ర్యాన్ని సద్వినియోగం చేసుకోవడం ఎంతో అవసరమన్నారు. ముందుగా ఏయూ పరిపాలనా భవనం వద్దనున్న మహాత్మగాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. కార్యక్రమంలో వర్సిటీ రెక్టార్ ఆచార్య కె.సమత, రిజిస్ట్రార్ ఆచార్య వి.క్రిష్ణమోహన్, అకడమిక్ డీన్ ఆచార్య కె.వెంకట రావు, ప్రిన్సిపాల్స్, డీన్‌లు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# డయల్ యువర్ యూనివర్సిటీ నిర్వహణ

## విద్యార్థుల సందేహాలకు ఫోన్‌లో సమాధానమిచ్చిన అధికారులు

**ఏయూన్యూస్, ఆగష్టు ;** ఆంధ్రవిశ్వవిద్యాలయంలో శుక్రవారం ఉదయం డయల్ యువర్ యూనివర్సిటీ కార్యక్రమం నిర్వహించారు. విద్యార్థుల ప్రశ్నలకు, సందేహాలకు వర్సిటీ రిజిస్ట్రార్ ఆచార్య వి.క్రిష్ణమోహన్ సమాధానమిచ్చారు. మెత్తం 39 మంది ఫోన్‌లో సంప్రదించారు. కార్యక్రమంలో రెక్టార్ ఆచార్య కె.సమత, సిడిసి డీన్ ఆచార్య సి.హెచ్ పాండు రంగా రెడ్డి, దూరవిద్య సంచాలకులు ఆచార్య పి.హరి ప్రకాష్, పరీక్షల డీన్ ఆచార్య డి.వి.ఆర్ మూర్తి, ఆచార్య రవీంద్ర బాబు, ప్రవేశాల సంచాలకులు ఆచార్య డి.ఎ.నాయుడు, కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ ఆదిలక్ష్మి , డిఆర్ ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.



# కంప్యూటర్ సైన్స్‌లో రవితేజకు ఏయూ డాక్టరేట్

**ఏయూన్యూస్, ఆగష్టు ;** ఆంధ్రవిశ్వవిద్యాలయం కంప్యూటర్ సైన్స్-సిస్టమ్స్ ఇంజనీరింగ్ విభాగ పరిశోధక విద్యార్థి భీమ రవితేజకు వర్సిటీ డాక్టరేట్ లభించింది. వర్సిటీ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి నుంచి డాక్టరేట్ ఉత్తర్వులను సోమవారం రవితేజ స్వీకరించారు. కంప్యూటర్ సైన్స్ ఇంజనీరింగ్ విభాగ ఆచార్యులు, అకడమిక్ డీన్ ఆచార్య కె.వెంకట రావు పర్యవేక్షణలో ' హైపర్‌స్పెక్ట్రల్ ఇమేజ్ సెగ్మంటేషన్ యూజింగ్ ఇన్ఫర్మేషన్ బేస్డ్ డైమెన్షనల్లీ అండ్ హైరార్కియల్ ఇమేజ్ ఫంక్షన్' అంశంపై జరిపిన పరిశోధనకు రవితేజకు వర్సిటీ డాక్టరేట్ లభించింది. ఈ సందర్భంగా రవితేజను విభాగ ఆచార్యులు, పరిశోధకులు తదితరులు అభినందించారు.



# గణితశాస్త్ర విభాగాధిపతిగా నానాజిరావు

## ఉత్తర్వులు అందజేసిన వీసీ ఆచార్య ప్రసాద రెడ్డి

**ఏయూన్యూస్, ఆగష్టు ;** ఆంధ్రవిశ్వవిద్యాలయం గణితశాస్త్ర విభాగాధిపతిగా ఆచార్య జి.నానాజి రావు నియమితులయ్యారు. బుధవారం ఉదయం వర్సిటీ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి నుంచి నియామక ఉత్తర్వులను నానాజి రావు స్వీకరించారు. గురువారం ఉదయం ఆచార్య నానాజిరావు విభాగాధిపతిగా బాధ్యతలు స్వీకరిస్తారు.



# వంగపండు మృతి వర్సిటీకి తీరనిలోటు

## వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి

**ఏయూన్యూస్, ఆగష్టు ;** ప్రజాకవి వంగపండు ప్రసాదరావు మృతి వర్సిటీకి తీరని లోటని ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి అన్నారు. వంగపండు ప్రసాదరావు మృతి పట్ల వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. విశ్వవిద్యాలయం థియేటర్ ఆర్ట్స్ విభాగంలో గౌరవ ఆచార్యునిగా ఆయన జానపద కళను విద్యార్థులకు నేర్పించడం జరుగుతోందన్నారు. సంవత్సరాలుగా ఆయన విశ్వవిద్యాలయానికి ఎనలేని సేవలు అందించారన్నారు. ఆయన కళను నేటితరం అందిపుచ్చుకుని సజీవంగా నిలపాల్సిన అవసరం ఉందని వీసీ ప్రసాద రెడ్డి అన్నారు.



# శ్రీకాంత్‌కు ఏయూ డాక్టరేట్

## ఉత్తర్వులు అందజేసిన వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి

**ఏయూన్యూస్, ఆగష్టు ;** ఆంధ్రవిశ్వవిద్యాలయం గ్రంధాలయ విభాగం పరిశోధక విద్యార్థి టి.శ్రీకాంత్‌కు డాక్టరేట్ లభించింది. విభాగాధిపతి ఆచార్య వి.ధన రాజు పర్యవేక్షణలో ' ఏ స్టడీ ఆన్ లైబ్రరీ అండ్ ఇన్ఫర్మేషన్ ఫెసిలిటీ ఇన్ కాలేజెస్ ఆఫ్ ఎడ్యుకేషన్- ఆంధ్రాయూనివర్సిటీ ఏరియా' అంశంపై జరిపిన పరిశోధనకు డాక్టరేట్ లభించింది. బుధవారం ఉదయం వర్సిటీ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి నుంచి డాక్టరేట్ ఉత్తర్వులను శ్రీకాంత్ స్వీకరించారు. తన పరిశోధనలో భాగంగా శ్రీకాంత్ 30 బిఇడి కళాశాలలు, 30మంది లైబ్రేరియన్‌లు, 240 మంది అధ్యాపకులు, 600 మంది విద్యార్థులనుంచి సమాచారాన్ని సేకరించారు. గ్రంధాలయాలను అధ్యాపకులు, విద్యార్థులు ఏ విధంగా వినియోగించుకుంటున్నారు, సద్వినియోగం చేసుకుంటున్నారు అనే అంశాలను అధ్యయనం చేశారు. ఈ సందర్భంగా శ్రీకాంత్‌ను విద్యావిభాగం బిఓఎస్ చైర్మన్ ఆచార్య టి.షారోన్ రాజు, ఏయూ జర్నలిజం అచార్యులు డాక్టర్ చల్లా రామక్రిష్ణ తదితరులు అభినందించారు.



# ఏయూకు విచ్చేసిన గిరిజన వర్సిటీ వీసీ

## అభినందించిన ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి

**ఏయూన్యూస్, ఆగష్టు ;** ఆంధ్రవిశ్వవిద్యాలయాన్ని కేంద్రీయ గిరిజన విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య టి.వి కట్టిమణి శుక్రవారం సందర్శించారు. ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా ఆచార్య కట్టమణికి ఏయూ వీసీ ప్రసాద రెడ్డి పుష్పగుచ్చం అందజేసి అభినందిందచారు. ఈ సందర్భంగా ఆచార్య కట్టమణి మాట్లాడుతూ సమన్వయంతో పనిచేస్తూ అభివృద్ది దిశగా నడవాలని ఆకాంక్ష వ్యక్తం చేశారు. గిరిజన విశ్వవిద్యాలయం అభివృద్ధికి ఏయూ సంపూర్ణ సహకారం అందించాలని కోరారు. ఈ సందర్భంగా కట్టమణిని ఏయూ వీసీ ప్రసాద రెడ్డి అభినందించి, శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో ఏయూ రిజిస్ట్రార్ ఆచార్య వి.క్రిష్ణమోహన్ తదితరులు పాల్గొన్నారు.



# ఫార్మశీ ఆచార్యుని మృతికి సంతాపం

**ఏయూన్యూస్, ఆగష్టు ;** ఆంధ్రవిశ్వవిద్యాలయం ఫార్మశీ కళాశాల విశ్రాంత ఆచార్యులు ఇ. వెంకట రావు (89) బుధవారం రాత్రి గెండెపోటుతో మరణించారు. ఆయన మృతికి ఫార్మశీ కళా శాల ప్రిన్సిపాల్ ఆచార్య కేవీ రమణమూర్తి, విభాగ ఆచారులు వై.రాజేంద్ర ప్రసాద్లు సంతాపం వ్యక్తం చేశారు. ఫార్మశీ కళాశాలకు, ఔషధ తయారీ రంగానికి ఆయన ఎనలేని సేవలు అందించారన్నారు. విశిష్ట పరిశోధనలు జరు పుతూ ఆయన ప్రతిష్టాత్మక రాష్ట్ర ప్రభుత్వ ఉత్తమ ఆచార్యుని అవార్డును, ఎం.ఎల ఖరోనా స్మారక పురస్కారాన్ని, ఆచార్య జి.పి శ్రీవత్సవ స్మారక పురస్కా రాన్ని, ఏపీఏ ఫెలోషిప్పు, ఏపీటీఐ జీవనసాఫల్య పురస్కారాన్ని, ఐఆర్ ఎఫ్ జీవన సాఫల్య పురస్కారాన్ని, ఏపీ అకాడమి ఆఫ్ సైన్స్ లైఫ్ టైం అచీవ్మెంట్ అవార్డులను సాధించారన్నారు. నూతన ఔషధ అన్వే ణలో ఆయన నిరంతరం పనిచేసే వారన్నారు. ఆచార్య వెంకట రావు 5 పేటెంట్లు సాధించారని, ఆయన పర్యవేక్షణలో 17 మంది పీహెచీలు అందుకున్నారన్నారు.




# సైనికోద్యోగుల నుంచి ఆన్లైన్ కోర్సులకు దరఖాస్తులు

**ఏయూన్యూస్, ఆగష్టు ;** ఏయూ సెంటర్ ఫర్ డిఫెన్స్ స్టడీస్ నిర్వహణలో సైనికోద్యోగులు, విశ్రాంత సైనికోద్యోగులకు ఆన్లైన్లో పలు కోర్సు లను నిర్వహించనున్నట్టు కేంద్రం సంచాలకుడు ఆచార్య ఎస్. పల్లంశెట్టి ఓ ప్రకటనలో తెలిపారు. ఇంటర్ తత్సమాన విద్యార్హత, డిగ్రీ విద్యార్హత కలి గిన వారికి పలు కోర్సులను నిర్వహిస్తున్నామ న్నారు. దరఖాస్తులను ఈ నెల 31లోగా కేంద్రంలో అందజేయాలన్నారు. పూర్తి సమాచారం కోసం 95815 71905 నంబర్లో సంప్రదించాలన్నారు. సర్టిఫికెట్ కోర్సుల నిర్వహణ

ఏపీ నైపుణ్యాభివృద్ధి కేంద్రం(ఏపీఎస్ఎస్డీసీ) సౌజన్యంతో మూడు నెలల నైపుణ్య శిక్షణ తరగ తులు నిర్వహిస్తున్నారు. ఫారిన్ లాంగ్వేజెస్, లాజి స్టిక్స్- సప్లయ్ చెయిన్ మేనేజ్మెంట్, సర్టిఫికెట్ కోర్స్ ఇన్ సైబర్ సెక్యూరిటీ, సర్టిఫికెట్ కోర్స్ ఇన్ డిజాస్టర్ మేనేజ్మెంట్ కోర్సులను నిర్వహిస్తు న్నామని పల్లంశెట్టి తెలిపారు. ఈ నెల 31లోగా ఆసక్తి ఉన్న వారు శివాజిలపాలెంలోని ఏయూ మహిళా ఇంజినీరింగ్ కళాశాలలో దరఖాస్తులు అం దజేయాలన్నారు. విద్యార్థులు ఎటువంటి రుసుం చెల్లించాల్సిన అవసరం లేదన్నారు.

# క్రీడల అభివృద్ధికి చర్యలు



**ఏయూన్యూస్, ఆగష్టు ;** క్రీడల అభివృద్ధికి రాష్ట్ర ప్రభు త్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటు న్నదని రాష్ట్ర మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు అన్నారు. మేజర్ ధ్యాన్ చంద్ జయంతి సందర్భంగా దేశ వ్యాప్తంగా నిర్వహించే జాతీయ క్రీడా దినోత్సవం శనివారం ఆంధ్ర గింది. ముఖ్య అతిథిగా హాజరైన మంత్రి ఏయూలోని ధ్యాన్ చంద్ విగ్ర హానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. వీసీ పీవీజీడీ ప్రసాదరెడ్డి, ఎమ్మెల్యే ధర్మశ్రీ, ఏయూ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ వి.కృష్ణమోహన్, ఏయూ వ్యాయామ విద్య, క్రీడా శాస్త్రం సంచాలకులు ఆచార్య ఎన్. విజయ్ మోహన్, విభాగాధిపతి డాక్టర్ పల్లవి, ద ఒలింపిక్ సంఘం విశాఖ అధ్యక్షుడు ప్రసన్నకుమార్, కార్యదర్శి ఎంవీ మాణిక్యాలు, బి.రా మయ్య, జిల్లా క్రీడాప్రాధికార సంస్థ చీఫ్ కోచ్ ఎన్.సూర్యారావు, సీనియర్ క్రీడాకారులు, ఫిజికల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్లు, పీఈటీలు పాల్గొన్నారు

# ఏయూలో బిటెక్ హానర్స్ కోర్సుకు శ్రీకారం

- అంతర్జాతీయ బిబిఏ-ఎంబిఏ నిర్వహణకు సెనేట్ అనుమతి
- టెక్స్టైల్ డిజైనింగ్, ఫ్యాషన్ డిజైనింగ్లో వొకేషనల్ కోర్సు
- విద్యార్థులకు నైపుణ్యాలతో కూడిన విద్య దిశగా సిలబస్లో మార్పులు
- వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి



**ఏయూన్యూస్, ఆగష్టు ;** ఆంధ్రవిశ్వవిద్యాలయంలో విద్యార్థులకు నైపుణ్యాలతో కూడిన విద్యను అందించే దిశగా సిలబస్ రూపకల్పన చేయడం జరుగుతోందని ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి అన్నారు. సోమవారం ఉదయం ఏయూ అకడమిక్ సెనేట్ సమావేశం జరిగింది. సెనేట్ మందిరంలో నిర్వహించిన సమావేశంలో ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విపత్కర పరిస్థితులను అధిగమిస్తూ ముందకు సాగడం జరుగుతోందన్నారు. అన్లైన్ బోధన విధానాన్ని అవలంభించామన్నారు. వర్సిటీలోని పలు విభాగాలు వెబినార్లను సమర్ధవంతంగా నిర్వహించాయన్నారు. కోవిడ్ విపత్తు సమయంలో సైతం తమ విశ్వవిద్యాలయం ఆచార్యులు సమర్ధవంతంగా పరిశోధన ప్రాజెక్టలను సాధించడం శుభపరిణామమన్నారు. త్వరలో విశ్వవిద్యాలయం పూర్తిస్థాయిలో సేవలు అందించే దిశగా, విద్యార్థులకు తరగతులు, పరీక్షల నిర్వహణకు విభిన్న వ్యూహాలను అవలంభించడం జరుగుతోందని వివరించారు.

ఫుడ్ క్రాఫ్ట్ ఇనిస్టిట్యూట్తో ఎంఓయూ, అవంతీ ఫౌండేషన్ సహకారంతో ఎంఎల్ఆర్ విభాగంలో పరిశోధన కేంద్రం నిర్మాణం వంటి అభివృద్ధి కార్యక్రమాలు జరిగాయన్నారు. జాతీయ స్థాయిలో ఎన్ఐఆర్ఎఫ్లో 19వ స్థానం, నేచర్ ఇండెక్స్లో 4వ స్థానం, ఇండియా టుడేలో 12వ స్థానాన్ని ఏయూ సాధించిందన్నారు. విశ్వవిద్యాలయం 93వ వార్షిక నివేదికను రెక్టార్ ఆచార్య కె.సమత ప్రతిపాదించారు. వర్సిటీ వార్షిక బడ్జెట్ను సైన్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య కె.శ్రీనివాస రావులు సెనేట్ ముందుంచారు. ఆంధ్రవిశ్వవిద్యాలయం నుంచి టెక్స్టైల్ డిజైనింగ్, ఫ్యాషన్ డిజైనింగ్లో బ్యాచిలర్ వొకేషనల్ కోర్సును, ప్రొడక్ట్ డిజైనింగ్లో వొకేషనల్ డిప్లమో కోర్సును 2021 నుంచి ప్రారంభించడానికి సెనేట్ ఆమోదం తెలిపింది. ప్రస్తుత తరుణంలో ఇటువంటి కోర్సులకు మంచి ఆదరణ ఉంటుందని సెనేట్ సభ్యులు అభినందించారు. రూసా పథకంలో భాగంగా అంతర్జాతీయ ప్రమాణాలతో బిబిఏ-ఎంబిఏ కోర్సును 2020-21 విద్యా సంవత్సరం నుంచి ప్రారంభించాలని నిర్ణయించారు. ఇంజనీరింగ్ విద్యార్థులను నైపుణ్యాలను అందించే చర్యల్లో భాగంగా బిఎస్ఎన్ఎల్తో ఎంఓయూ చేసుకుని విద్యార్థులకు ఇంటర్న్షిప్, ప్రోజక్ట్ వర్క్, సర్టిఫికేట్ కోర్సును అందించే దిశగా, ఎంబిఏ(మార్కెటింగ్, హెచ్ఆర్, ఫైనాన్స్) విద్యార్థులకు ఉపయుక్తంగా దీనిని తీర్చిదిద్దాలని నిర్ణయం తీసుకున్నారు. ఏయూ సెంటర్ ఫర్ డిఫెన్స్ స్టడీస్ నుంచి కొత్తగా 10 కోర్సులను నిర్వహించడానికి సెనేట్ ఆమోదం తెలిపింది.

రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్ జగన్ మోహన రెడ్డి సూచించిన విధంగా ప్రతీ విద్యార్థికి ఉపాదిని అందించే దిశగా ఇంజనీరింగ్ సిలబస్లో మార్పులు చేసారు. బిటెక్ హాజన్స్, బిటెక్ మైనర్ కోర్సులను ప్రారంభించడానికి సెనేట్ ఆమోదం తెలియజేసింది. ప్రతీ విద్యార్థికి పూర్తిస్థాయిలో నైపుణ్యాలు, అదనపు సామర్థ్యాలు కల్పించే దిశగా ఈ 10 నెలలు ఇంటర్న్షిప్,5 స్కిల్ డెవలప్మెంట్ కోర్సులను దీనిలో అందించనున్నారు. ఎంఆర్ సంస్కృత కళాశాల నుంచి ఐదేళ్ల బిఏ ఓరియంటల్ లాంగ్వేజ్ కోర్సును ప్రారంభించడానికి సెనేట్ అనుమతి ఇచ్చింది.

సమావేశంలో ఏయూ రిజిస్ట్రార్ ఆచార్య వి.క్రిష్ణమోహన్, మాజీ వీసీ ఆచార్య కె.వి రమణలు ప్రత్యక్షంగా పాల్గొనగా మాజీ వీసీలు ఆచార్య జి.ఎస్.ఎన్ రాజు, ఆచార్య బీల సత్యనారాయణలు పరోక్షంగా పాల్గొన్నారు. ఉన్నత విద్యా మండలి చైర్మన్ ఆచార్య హేమచంద్రారెడ్డి ఆన్లైన్లో సదస్సులో పాల్గొన్నారు. ఏయూ సాధిస్తున్న ప్రగతి రాష్ట్రంలో ఇతర విశ్వవిద్యాలయాలకు ఎంతో ఆదర్శంగా నిలుస్తోందన్నారు. రాష్ట్రంలోని విశ్వవిద్యాలయాలకు ఏయూ మార్గదర్శకంగా నిలుస్తుందన్నారు. కరోనా విపత్తు సమయంలో సైతం ఆచార్యులు పరిశోధన ప్రాజెక్టులు సాధించడం స్ఫూర్తిని నింపుతోందన్నారు.




# ఆవిష్కరణలే పరిశోధనల పరమావధి కావాలి

**ఏయూన్యూస్, ఆగష్టు ;**
నూతన ఆవిష్కరణలే పరిశోధనల పర బిమావధి కావాలని ఏయూ వీసీ పి.వి.జి.డి.ప్రసా దరెడ్డి అన్నారు. శనివారం ఏయూ బయోటెక్నాలజీ విభా గంలో నిర్వహించిన ఆచార్య టి.ఎం. రాధాకృష్ణ, టి.ఆ ర్.భారతి స్మారకోపన్యాసంలో ఆయన రాధాకృష్ణ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. అనంతరం మాట్లాడుతూ విశ్వవిద్యాలయంలో ఇంటర్ డిసిప్లినరీ రీసె ర్చ్కు అత్యధిక ప్రాధాన్యం, ప్రోత్సాహం అందింస్తున్నామని తెలిపారు. ఆచార్య రాధాకృష్ణ ఆచార్యుడిగా, సమర్థ పరిపా లనాదక్షుడిగా పేరుగాంచారన్నారు. ఉన్నత విద్యలో 50 శాతం జిఈఆర్ సాధించే దిశగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్రెడ్డి కృషి చేస్తున్నారన్నారు. యువత పారిశ్రామిక వేత్తలుగా రాణించడానికి అవసరమైన వసతులు, ప్రోత్సా హకాలను రాష్ట్ర ప్రభుత్వం అందిస్తోందన్నారు. రీసెండెం డ్స్ అండ్ డెవలప్మెంట్స్ ఇన్ బయోటెక్నాలజీ అంశంపై అమెరికాలోని నేషనల్ ఐ ఇనిస్టిట్యూట్ ఇంట్రాయ్యూరల్ రీసెర్చ్ సైంటిస్ట్ డాక్టర్ ఎ.ఆర్.కె.ప్రసాద్ ఆన్లైన్లో ప్రసం గించారు. కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య వి.కృష్ణమోహ న్, సైన్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య కె. శ్రీనివాసరావు, విభాగాధిపతి ఆచార్య లక్ష్మి, ఆచార్య జి.సుధాకర్, ఆచార్య కె.పి.జె. హేమలత విభాగ ఆచార్యులు, పరిశోధకులు పాల్గొన్నారు.

# అమర వీరులకు ఏయూ సలాం

## - దేశం కోసం ప్రాణాలర్పించిన జవాన్ల కుటుంబీకులకు పీహెచ్ డీ, పీజీ సీట్లు
## - ఫీజులోనూ 50 శాతం రాయితీ




**ఏయూన్యూస్, ఆగష్టు ;** అమర వీరులకు ఆంధ్రా యూనివ ర్సిటీ (ఏయూ) సముచిత గౌరవం ఇస్తోంది. దేశం కోసం ప్రాణత్యాగం. చేసిన అమర వీరుల కుటుంబీకులు, వారి పిల్లలకు పీహెచ్ డీ, పీజీ కోర్సుల్లో ప్రత్యేక సీట్లు కేటాయించనుంది. దీంతోపాటు పీజులోనూ 50 –శాతం రాయితీ కల్పించనున్నట్టు ఏయూ వీసీ ఆచార్య పీవీజీడీ ప్రసాదరెడ్డి తెలిపాడు.. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్రెడ్డి విద్యా రంగంలో తీసుకొస్తున్న విప్లవాత్మక మార్పులు, అందిస్తున్న ప్రోత్సాహాన్ని స్ఫూర్తిగా తీసుకుని నూతన పథకాన్ని ప్రారంభిస్తున్నట్లు వీసీ వెల్లడించారు.

### సూపర్ న్యూమరల్ సీట్లు:

– ఈ ఆంధ్ర విశ్వవిద్యాలయం తొలిసారిగా అమర వీరులకు సూపర్ న్యూమరరీ సీట్లు ఏర్పాటు చేసింది. పీహెచ్డీ కోర్సులో రెండు, పీజీ కోర్సుల్లో ఐదు సీట్లు ఇవ్వాలని నిర్ణయించారు.

– దేశంలోని అమరవీరుల కుటుంబీకులు ఎవరైనా వీటికి దరఖాస్తు చేసుకోవచ్చు. వారి ప్రతిభ ఆధారంగా సీట్లు కేటాయిస్తారు.

– ప్రస్తుతం వర్సిటీ ప్రవేశాల్లో అనుసరిస్తున్న రెగ్యులర్ రిజర్వేషన్ విధానానికి అదనంగా ఈ సూపర్ న్యూమరరీ సీట్లు ఉంటాయి

### ఉపాధి కల్పనకు భిన్న కోర్సులు :

– ఏయూలో నెలకొల్పిన సెంటర్ ఫర్ డిఫెన్స్ స్టడీస్ నిర్వహణలో 'ఏయూ డిఫెన్స్ జాయింట్ ఎడ్యుకేషన్ ప్రోగ్రాం లో భాగంగా త్రివిధ దళాలకు చెందిన ఉద్యోగులకు, విశ్రాంత ఉద్యోగులకు అవసరమైన నైపుణ్యా భివృద్ధి ఉపాధి కల్పన నిమిత్తం విభిన్న ఉపాధి కల్ప నకు విభిన్న కోర్సులను అందిస్తున్నారు.




– వీటితోపాటు రక్షణ సంబంధ పరిశోధనల్లో సైతం ఏయూ దురుకైన భూమిక పోషిస్తోంది. నేషనల్ సైబర్ సెఫ్టీ అండ్ సక్యూరిటీ స్టాండర్డ్స్ (ఎన్.ఎస్.ఎస్ఎస్) ఏయూకు ప్రత్యేక గుర్తింపునిచ్చింది. ఇటీవల

– డిఫెన్స్ స్ట్రాటజిక్ స్టడీస్ – మేనేజ్ మెంట్ ఆఫ్ ఇంటర్నేషనల్ రిలేషన్స్ ఎమ్మెస్సీ కోర్సు, రెండు సంవత్సరాల కాలవ్యవధితో పీజీ కోర్సును హ్యూమన్ రిసోర్స్ మేనేజ్ మెంట్లో నిర్వహిస్తున్నామన్నారు.

### ముఖ్యమంత్రి స్ఫూర్తితో....:



దేశం కోసం ప్రాణాలర్పించిన సైనికుల కుటుంబాలకు అండగా వాల్సిన అవసరం ఉంది. విద్యతోనే కుటుంబ ప్రగతి, వికాసం. సాధ్యపడుతుందన్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి స్ఫూర్తితోనే ఈ ప్రత్యేక పథకాన్ని అమల్లోకి తెచ్చాం..

– పీవీజీడి ప్రసాద రెడ్డి, ఉపకులపతి, ఏయూ

# విక్రంబాబుకు వర్సిటీ డాక్టరేట్



**ఏయూన్యూస్, ఆగష్టు ;** ఆంధ్ర విశ్వవిద్యా భౌతిక శాస్త్ర విభాగ పరిశోధక ద్యార్థి బి.వి వి బాబుకు వర్సిటీ డాక్టరేట్ లభిం చింది. వర్సిటీ రెక్టార్, భౌతిక శాస్త్ర విభాగం ఆచార్యులు కె.సమత, వి.వీరయ్యల పర్యవేక్షణలో 'సిస్టమేటిక్ స్టడీస్ ఆన్ మెగ్నిషియం, వెనెడియం, నియో బియం సబ్స్టిట్యూటెడ్ లిథియం టైటనేట్ ఆనోడ్ మెటీరియల్స్ ఫర్ లిథియం అయాన్ బ్యాటరీస్' అనే అంశంపై జరిపిన పరిశోధనకు డాక్టరేట్ లభిం చింది. ఈ సందర్భంగా విక్రంబాబును విభాగ ఆచార్యులు, పరిశోధకులు అభినందించారు.

# నిస్వార్థ సేవకుడు టంగుటూరి

## ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి
## 149వ జయంతిని పురస్కరించుకుని నివాళి

**ఏయూన్యూస్, ఆగష్టు ;**
నిస్వార్థ ప్రజా సేవకు నిదర్శ నంగా మాజీ ముఖ్యమంత్రి టంగుటూరి ప్రకాశం పంతులు నిలుస్తారని ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి అన్నారు. టం గుటూరి 149వ జయంతిని పురస్కరించుకుని ఆదివారం ఉదయం ఏయూ అకడమిక్ సెనేట్ మందిరంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. అనంతరం మాట్లా డుతూ ఆంధ్రప్రదేశ్ తొలి ముఖ్యమంత్రిగా రాష్ట్ర అభివృద్ధికి నాంది పలికారన్నారు. దేశం కోసం సర్వం త్యాగం చేసిన మహోన్నత వ్యక్తిగా టం గుటూరి చరిత్రలో నిలుస్తారన్నారు. బ్రిటిషువారి తుపాకులకు ఎదురొడ్డి నిలచి స్వాతంత్ర్యం రింగ్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య పేరి శ్రీనివాస కోసం పోరాడిన ఆయన తెగువ, ధైర్యం నేటి యువతకు స్ఫూర్తిదాయకం అన్నారు కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య వి. క్రిష్ణమోహన్, ఏయూ ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ పేరి శ్రీనివాస్రావు, డీన్ ఆచార్య ఎన్. సత్యనారాయణ, ఎన్ ఎస్ఎస్ సమన్వయకర్త ఆచార్య ఎస్. హరనాథ్ తదితరులు పాల్గొన్నారు.



Chief Patron Prof. P.V.G.D. Prasada Reddy, Chief Editor Prof K.Samatha,Publisher Prof V. Krishna Mohan, Chief Advisor Prof James Stephen, Technical Adviser D.Sivakumar Reddy, Editorial Team Dr. Challa Rama Krishna, Prof. D.Lalitha Bhaskari, Dr. T.Vijaya Lakshmi, Mr. V.V.S.V Narasimham, Dr. Ch. Satyanarayana, Andhra University South Campus, Visakhapatnam, Andhra Pradesh, India, Pin: 530 003, Phone : 0891-284422